విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ఏజెన్సీలో పాఠశాలలను కొనసాగించాలి

విశాలాంధ్ర - పాడేరు: పాడేరు మండలంలో వణుగుపల్లి పంచాయితీలో వి.కనకపుట్టు, గడ్డిబంధలు, బడిమేల, వల్లాయి, బర్సింగి, గడ్డి వలస గ్రామాలలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కొనసాగించాలని సీపీఎం మండల కార్యదర్శి ఎల్.సుందరరావు, గిరిజన సమైక్య మండల కార్యదర్శి కె.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ మంది విద్యార్థులు ఉన్నారనే కుంటి సాకుతో ఈ పాఠశాలలను మూసేయాలని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం వి.కరకపుట్టు పాఠశాల వద్ద విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులతో ఆందోళన చేపట్టారు. గ్రామంలో 50 కుటుంబాలు జీవిస్తున్నారని, 6 గురు విద్యార్థులు చదువుకు ంటున్నారన్నారని, స్కూల్ ఎత్తేస్తే మూడు కిలో మీటర్ల పరిధిలో ఉన్న మినుములురుకు వెళ్ళవలసి వస్తుందని అన్నారు. ఈ ప్రతిపాదనలు తక్షణమే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బి.నరేష్, రమేష్, సూర్యం, రాము, కొండబాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - మునగపాక: సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా శ్రీ ఆదినారాయణ స్వామి రాజయోగాశ్రమం ట్రస్టు ఆధ్వర్యంలో తోటాడ జెడ్పీ హైస్కూలు పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను బుధవారం అందజేశారు. హైస్కూలు ప్రధానో పాధ్యాయుడు కుమార్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ సూరిశెట్టి భాస్కరరావు, ట్రస్టు సభ్యులు గెద్దం వెంకటరావు, పేర్ని దుర్గాప్రసాద్, గెద్దం సూర్యనారాయణ, కాకి అప్పారావు, వానపల్లి అప్పలరాజు, నూకలక్ష్మీ నారాయణ, వీరబాబు, సూరిబాబు, నమః శివాయ, గోవింద్, పేర్ని సముద్రాలు, కమిటీ సభ్యులు బొడ్డేటి శ్రీనివాస్, ఆర్‌కె మాస్టర్, కాండ్రేగుల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేయి చేయి కలుపుదాం... కాలనీని అభివృద్ధి చేసుకుందాం

విశాలాంధ్ర - పెందుర్తి: చేయి చేయి కలుపుదాం...కాలనీ అభివృద్ధి సాధించుకుందాం అని నాయుడు తోట హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపకులు, వైసీపీ నగర అధికార ప్రతినిధి యతిరాజుల నాగేశ్వరావు అప్పల నరసింహ కాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు. జీవీఎంసీ 94వ వార్డు పరిధి అప్పల నరసింహం కాలనీ, ముఖ ద్వారం నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. దశాబ్దాలు కాలం క్రితమే ఇక్కడ ఆర్చి నిర్మాణం చేపట్టారని, అయితే పూర్తికాకుండా ఆగిపోయిందని పేర్కొన్నారు. అసోసియేషన్ సంఘ సభ్యులు నిధులతో ప్రస్తుతం ఆర్చ్ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్రీనివాసరావు, సంఘ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని మృతదేహం

విశాలాంధ్ర - యలమంచిలి: యలమంచిలి జాతీయ రహదారి సమీపంలో నిర్మాణంలో గల ఒక ప్రైవేటు కర్మాగారం వద్ద బుధవారం అనుమానాస్పద స్థితిలో సగం కాలి ఉన్న మృతదేహాన్ని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై సీఐ గఫూర్ తెలిపిన వివరాల ప్రకారం యలమంచిలి మండలం మర్రిబంద పరిధిలో గల జాతీయ రహదారి పక్కన నిర్మాణంలో ఉన్న ఒక ప్రైవేటు కర్మాగారం వద్ద సగం కాలి ఉన్న గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు అక్కడి సెక్యూ రిటీ గుర్తించి బుధవారం ఉదయం పోలీసులకు సమాచారమిచ్చా రన్నారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమీ శాలి, పరవాడ డీఎస్పీ వి.శ్రీనివాసరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్ మృతదేహాన్ని పరిశీలించి హిజ్రాగా గుర్తించారని తెలియజేశారు. ఈ ఘటనపై వీఆర్‌వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అడిషనల్ ఎస్సై కె.వెంకట్రావ్ తెలిపారు.

కాకతీయ ఐటిఐ హాస్టల్ గదిలో విద్యార్థి బలవర్మరణం

విశాలాంధ్ర - గాజువాక సిటీ : గాజువాక కాకతీయ పబ్లిక్ స్కూల్లో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. హాస్టల్ గదిలో ఉరేసుకుని బలవన్మరణం చెందాడు. ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తిని కోరాపుట్ ఒడిస్సాకు చెందిన ఆశిష్ జయపురాగా గుర్తించారు. ఆశిష్ కాకతీయ పబ్లిక్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు గాజువాక కాకతీయ పబ్లిక్ స్కూలుకు చేరుకుని వివరాలు సేకరించారు. ఆశిష్ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది మృతికి గల కారణాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

రాగి జావ మెనూ ప్రయోగాత్మక కార్యక్రమం

విశాలాంధ్ర - నాతవరం: జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా మార్చి 2 నుండి ప్రారంభించనున్న రాగి జావ మెనూ ప్రయోగాత్మక కార్యక్రమం బుధవారం నాతవరం మండలం మర్రిపాలెం ఎంపియుపి పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ టి.అమృతకుమార్ మాట్లాడుతూ వచ్చే నెల 2 నుండి ఈ కార్యక్రమం అమల్లోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంతు రమణమ్మ, సాంబమూర్తి, పాఠశాల విద్యాకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లంపి స్కిన్ వ్యాధి లక్షణాలు లేవు

విశాలాంధ్ర - సీలేరు: జికెవీధి మండలం సీలేరు, దారకొండ చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కడా లంపీ స్కిన్ వ్యాధి లక్షణాలు లేవని సీలేరు వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ యు.రాజశేఖర్ స్పష్టం చేశారు. జికెవీధి మండలం సీలేరు, దారకొండ చుట్టుపక్కల గ్రామాలలో పశువులకు చర్మ వ్యాధులు వచ్చినట్లు రైతులు తెలియజేయడంతో దారకొండ సమీప గ్రామాల్లో పశువైద్య శిబిరం నిర్వహించారు. అనారోగ్యంతో ఉన్న పశువులకు చికిత్స అందించారు. ఎటువంటి లంపీ స్కిన్ వ్యాధి లక్షణాలు పశువులకు లేవన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్ ఎం.అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌తో విజ్ఞానం

విశాలాంధ్ర - మాకవరపాలెం: టాలెంట్ టెస్ట్ విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుందని మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ అన్నారు. ఉగాది వేడుకల్లో భాగంగా గౌతమి లలిత కళా శిక్షణా కేంద్రం వారు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మీ ప్రతిభను ప్రదర్శించుటకు మంచి అవకాశమన్నారు. ఈ కార్య క్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుందరరావు, వ్యవస్థాపకులు పి.రంగరాజు, కార్యదర్శి ఎం.శేషగిరిరావు, ఉపాధ్యాయులు శ్రీరామ్మూర్తి, ఆర్.నారాయణమూర్తి పాల్గొన్నారు.

సుస్థిర లక్ష్యాల సాధనకు సచివాలయ సిబ్బంది కృషిచేయాలి

విశాలాంధ్ర - చింతపల్లి: సుస్థిర లక్ష్యాల సాధనకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలని పాడేరు డివిజనల్ పంచాయతీ శాఖ అధికారి పిఎస్ కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో లాలం సీతయ్య అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు మారుమూల గ్రామాలలో అమలయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ప్రసూతి మరణాలు, మాతా శిశు మరణాల నివారణకు కృషి చేయాలని, అదేవిధంగా నవజాత శిశువులకు 16 వారాలు వయసు వరకు నిర్ణీత వ్యవధిలో వాక్సినేషన్ అందేలా, సచివాలయ పరిధిలో గర్భిణుల వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి కొరు ప్రోలు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు కే.పూర్ణచంద్రావు, రాజేష్, గోవింద్, సచివాలయం గ్రేడ్-5 కార్యదర్శులు కోరాబు శివకుమార్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రగ్బీ క్రీడతో శరీర ధారుడ్యం

విశాలాంధ్ర - అచ్యుతాపురం: శరీర దారుడ్యానికి రగ్బీ ఆట ఎంతగానో ఉపయోగప డుతుందని రగ్బీ అషోసి యేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.రామాంజనేయులు అన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో నిర్వహించిన అండర్-11 రగ్బీ పోటీల్లో విశాఖ జిల్లాకు చెందిన అమ్మాయిలు మూడవ స్థానం దక్కించుకున్నట్లు జిల్లా కార్యదర్శి కిషోర్ కుమార్ తెలిపారు. ఎనిపీడీఓ తోట చందన చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగిందన్నారు. అలుపెరగని ఆటలు ఆడటం ద్వారా పిల్లలు భవిష్యత్తులో ఎటువంటి సమస్యలనైనా సమర్ధవంతంగా ఎదుర్కోగలుగుతారని కోచ్ కూండ్రపు వెంకట్ అన్నారు.

వాలీబాల్‌లో దార్లపూడి హైస్కూల్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - యస్.రాయవరం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి వాలీబాల్ అండర్ 14 బాలుర విభాగంలో దార్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రతిభ కనపరిచాడు. ఇటీవల గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దార్లపూడికి చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి పినపోలు జితేంద్ర ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఇతని ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు శాంతి ప్రసూన, వ్యాయామ ఉపాధ్యాయుడు పి.శ్రీనివాసరావు ఇతర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీదే విజయం: వైవీ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే రానున్న ఏ ఎన్నికల్లోనైనా వైసీపీ విజయానికి దోహదపడతాయని వైసిపి ఉమ్మడి విశాఖ జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి.సుబ్బా రెడ్డి అన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్ర నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ బుధవారం తన నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం వైవి సుబ్బారెడ్డి, ఉపముఖ్య మంత్రులు బూడి ముత్యాల నాయుడు, పీడిక రాజన్న దొర, మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, అదీప్ రాజు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, మేయర్ హరి వెంకట కుమారి తదితరులు మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా ఓటు వేసి ఆ అభిమానాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. అంతకుముందు బీచ్ రోడ్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి ఆలయంలో నామినేషన్ పత్రాలను స్వామివారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మార్చి 7న డోలోత్సవం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి డోలోత్సవం (బొట్టినడుగు పున్నమి) మార్చి 7న జరుగనుందని ఈఓ త్రినాథ రావు, ఏఈఓ ఆనంద్ కుమార్, సూపరింటెండెంట్ జి.అప్పల నాయుడు తెలిపారు. సింహగిరీశుని వార్షిక తిరు కల్యాణ మహోత్సవాల్లో భాగంగా పాల్గుణ పౌర్ణమి సందర్భంగా తొలి డోలోత్సవం జరుగుతుందన్నారు. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజుల అవతారంలో ముస్తాబై కొండక్రింద కొలువై ఉన్న అడవివరం గ్రామదేవత, అప్పన్న సోదరి అయిన పైడితల్లమ్మ వారి వద్దకు మంది మార్బలంతో బయలుదేరి వెళ్తారు. సోదరి నీ కుమార్తెను మేము వివాహమాడుటకు నిర్ణయించితిమి మీకు సమ్మతమేనా అని స్వామివారి తరుపున అర్చకులు అమ్మవారి తరుపున అర్చకులను అడుగగా ఇప్పుడే ఏమితొందర అని పైడితల్లమ్మ వారు స్వామితో అనగా అలిగి పుష్కరిణి సత్రం వద్ద ఉన్న మండపంనకు వెళ్తారు. కొద్దిసేపటి తరువాత తిరిగి తన సోదరి వద్దకు వెళ్ళి నీ కుమార్తెతో వివాహం చేస్తావా చెయ్యవా అని స్వామి అడుగగా సరే అని అమవారు వివాహంనకు ఒప్పించి ముహూర్తం ఖరారు చేయి స్తారు. స్వామివారి తరుపున అర్చకస్వాములు డోలోత్సవం (బొట్టినడుగు పున్నమి) అనే ఉత్సవం చేయటం ఆచారం.

పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలి

ఐసీడీఎస్ సీడీపీవో బాలచంద్రమణి

విశాలాంధ్ర - హుకుంపేట: అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని ఐసీడీఎస్ సీడీపీవో బాలచంద్రమణి దేవి అన్నారు. బుధవారం విశాలాంధ్రలో "సకాలంలో రాని 108" "కడుపులో మృతి చెందిన చిన్నారి" అనే కథనానికి స్పందించి పనసబంద, కిన్నెర్లోవ గ్రామాలను సందర్శించారు. మంగళవారం శిశువు పోగొట్టుకున్న కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. శిశువు మృతి చెందడంపై గల కారణాలను, పోషకాహారాలు ఏ విధంగా అందిస్తున్నారన్న దానిపై ఆరా తీశారు. అనంతరం దిగుడుపుట్టు గ్రామంలో సందర్శించారు. గ్రామంలో చిన్నారులకు వశుచి వ్యాధి సోకుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎస్‌కె అక్కిన బేగం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీతంరాజు సుధాకర్ గెలుపునకు కృషి చేయాలి

విశాలాంధ్ర - అనంతగిరి: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నియోజక వర్గంలో వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని శాసనసభ్యులు చెట్టి పాల్గుణ అన్నారు. అనంతగిరి మండలంలో రొంపల్లి వీఆర్వో శంకరరావు అనారోగ్యంతో మృతిచెందగా ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించారు. అనంతరం మండలంలోని వైసీపీ నాయకులతో ఎమ్మెల్సీ ఎన్నికలపై సుదీర్ఘంగా చర్చించారు. మండలంలో 661 ఓట్లు ఉన్నాయని అదే విధంగా వివిధ శాఖల్లో వేరే ప్రాంతాలకు చెందిన పట్టభద్రులు ఇక్కడ పనిచేస్తున్నందున ప్రతి ఒక్కరూ వైసీపీకి ఓటు వేసేలా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. మండల లో పదిమంది సభ్యులతో ప్రత్యేక బృం దాన్ని ఏర్పాటు చేస్తామని ఆ బృందం పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగు సూచనలు చేయాలని ఎంపీపీ శెట్టి నీలవేణికి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు భీమవరపు గంగూలు, కొర్రా సూర్య నారాయణ, రొంపల్లి సర్పంచ్ చిరంజీవి, కోఆప్షన్ సభ్యుడు షేక్ మదీనా తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర - మునగపాక: మండలంలోని మూలపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి.అనిల్ కుమార్‌తో పాటు వైద్య సిబ్బంది సేవలు అందించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం తలుపుతట్టి వారియొక్క ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని తదను గుణంగా వైద్య సేవలు అందించబడతాయని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ బిసెట్టి గంగా అప్పలనాయుడు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞానంతోనే సమాజాభివృద్ధి

కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర - అనకాపల్లి: సమాజాభివృద్ధి విజ్ఞానంతో మాత్రమే సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం ఆయన స్థానిక జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల జ్ఞానానికి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు గట్టి పునాది వేయాలని పిలుపునిచ్చారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు వ్యవసాయం, పర్యావరణం, సౌర శక్తి, సేంద్రీయ ఎరువులు, ప్రకృతి వ్యవసాయం, భౌతిక, వైద్య, గణిత శాస్త్రాలకు సంబంధించిన విషయాలను అందరికీ సులభంగా అర్థమయ్యే రీతిలో ఆవిష్కరణలను ప్రదర్శించారని మెచ్చుకున్నారు. ఈ ప్రదర్శనలో జిల్లాలోని 89 పాఠశాలలకు చెందిన 120 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.ఓ సుజాత, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకట లక్ష్మమ్మ, డిప్యూటీ డీఈఓ ప్రేమ్ కుమార్, ఎంఈఓ దివాకర్ పాల్గొన్నారు.

టీడీపీ గ్రామ కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర - తగరపువలస: టి.నగరపాలెం గ్రామంలో టీడీపీ గ్రామ కమిటీల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా దువ్వి సురేష్, జనరల్ సెక్రెటరీగా పోట్నూరు చిన్న రాము, వైస్ ప్రెసిడెంట్‌గా సుగాసి అవినాష్, కోశాధికారి గారి శంకర్, మెంబర్ పల్ల చిరంజీవి, పల్ల నాగరాజు, ఇడదాసరి శ్రీను, గోద్దు శ్రీను, సుఖాసి రామక్రిష్ణ, తెలుగు యువత అధ్యక్షుడుగా పోతిన సాయి కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోట్నూరు రాము, తమ్మిన వెంకటరమణ పాత్రుడు, పోట్నూరు చిట్టిబాబు, పూసర్ల రామారావు యాదవ్, కోరాడ అప్పారావు పాల్గొన్నారు.

చిన్నారికి ఓఎస్‌జీ ఫౌండేషన్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఆనందపురం: మండలం బోయ పాలెంకు చెందిన ఓఎస్‌జీ ఫౌండేషన్ పినాకిల్ ఆసుపత్రిలో మూడు నెలల చిన్నారికి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం గొనప పుట్టుగ గ్రామానికి చెందిన లండ సంతోష్ 3 నెలల పాపకి గుండె ఆపరేషన్ నిమిత్తం నగదును అందించారు. అదేవిధంగా మామిడి దిలీప్ కుమార్, జై జవాన్ ఫౌండేషన్, బెస్ట్ టీం తమవంతుగా కార్యక్రమానికి చేయూతనిచ్చారు. సంస్థ ప్రతినిధి శివ దళాయి మాట్లాడుతూ చిన్నారికి ఇంకా దాతలు సాయం చేసేందుకు ముందుకురావాలన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు ఉపాధి కల్పించాలి

విశాలాంధ్ర - రావికమతం: మండలంలో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలన్నింటికీ ఉపాధి పని తప్పనిసరిగా కల్పించాలని ఏపీడీ మనీ కుమార్ తెలిపారు. బుధవారం క్షేత్రస్థాయి సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ కులాలకు సంబంధించి సుమారు 2000 జాబు కార్డులు కలిగి ఉన్నాయని ఇంకను ఏ ఒక్కరు జాబు కార్డు లేకుండా ఉండకూడదని అన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఉదయం 7 గంటలకే పనుల్లో నిమగ్నం కావాలన్నారు. గ్రామాలలో క్వాలిటీ వర్క్‌ను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కాశి, టీఏ మోహన్, సీఓ శ్రీను పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - సింహాచలం: గ్రేటర్ విశాఖ 98వ వార్డులో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 28వ తేదీ వరకు జరగనుంది. పార్టీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల సందీప్, వార్డు నాయకులు మజ్జి సూరిబాబు ఆధ్వర్యంలో బుధవారం 100 సభ్యత్వాలు నమోదు అయ్యాయి. సందీప్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన సైన్యాన్ని మరింత పెంచుతామన్నారు. రాబోయే ఎన్నికల్లో నాయకులు పోటీ చేసి గెలుపొంది రాష్ట్రాన్ని సస్య శ్యామలంగా తీర్చి దిద్దుతామన్నారు.

గీతం వర్సిటీలో ఆస్ట్రేలియన్ ఎడ్యుకేషన్ ఫెయిర్

విశాలాంధ్ర - మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఆస్ట్రేలియాలోని ప్రముఖ విద్యా సంస్థలలో ఉన్నత విద్యా అవకాశాలపై బుధవారం ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించారు. ఆస్ట్రేలియా ట్రేడ్ పెట్టుబడుల కమిషనర్ మోనికా కెనడి హాజరై గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్‌తో సమావేశమయ్యారు. ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ ప్రపంచ శ్రేణి విద్యాలయంగా గీతంను తీర్చి దిద్దడానికి నిర్దేశించుకున్న లక్ష్యాలను వివరించారు. తమ దేశంలోని విశ్వవిద్యాలయాలలో భారతీయ విద్యార్థులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గీతం కెరీర్ సర్వీసెస్ అసోసియేట్ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్, సి.ఎ. శ్రీరామ్, డాక్టర్ బి.రవికాంత్ ఆస్ట్రేలియాలోని విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

చెట్టు కొమ్మల నరికివేతపై ఆర్‌అండ్‌బీ ఏఈ విచారణ

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కన ఒక భవనం కోసం అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను ఎటువంటి అనుమతులు లేకుండా తొలగించడం పై ఆర్ అండ్ బి ఏఈ జ్ఞానేశ్వర్‌రావు విచారణ నిర్వహించారు. భవనం కోసం చెట్టు కొమ్మలను నరికివేత అనే వార్త విశాలాంధ్రలో ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పంచాయతీ వార్డు సభ్యులు ఎంఎస్ఎన్ మూర్తితో పాటు కొంత మంది వార్డు సభ్యులు స్థానిక తహశీల్దారుకి ఫిర్యాదు చేశారు. అక్కడ స్పందన లేకపోవడంతో జిల్లా కలెక్టర్ కు స్పందన లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆర్ అండ్ బి ఎఈ విచారణ నిర్వహించారు. అనుమతులు లేకుండా చెట్టు కొమ్మలను తొలగించినట్లు గుర్తించారు. ఫిర్యాదు చేసిన వారితో పంచాయతీ కార్యాలయంలో చర్చలు జరిపారు. చెట్టు కొమ్మలను తొలగించాలంటే ఆర్ అండ్ బి శాఖ అనుమతులు ఉండాలా లేదా అని ప్రశ్నించారు. తొలగించిన కొమ్మలను తిరిగి అప్పగించాలని విద్యుత్ ఏఈ సుబ్రహ్మణ్యంకు నోటీసు జారీ చేశారు. అయితే తొలగించిన చెట్టు కొమ్మలను చెక్కల మిల్లుకు తరలించిన అధికారులు వాటిని ఎలా అప్పగిస్తారో వేచి చూడాల్సి ఉంది.

CHANGE OF NAME

I, GORSUPUDI SAILAJA (Old Name) W/o. Gundu Appalaraju, residing at D.No.1-273, Thota Veedi, Bhogapuram, Vizianagaram (Dist)., Andhra Pradesh. I have changed my name as GUNDU SAILAJA (New Name). Here after my name is known as GUNDU SAILAJA (New Name)

MANAPPURAM HOME FINANCE PVT. LTD.

మనప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
పూర్వపు మనపురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్,
సిఐఎన్ : యు65923కె12010పిఎల్‌సి039179, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్‌స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093.

డిమాండ్ నోటీసు

ఈ క్రింది రుణగ్రహీతలు కంపెనీ నుంచి వారు పొందిన రుణ సౌకర్యం యొక్క అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రుణాలను నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ)గా వర్గీకరించడమైనది. ఈ విషయమై కంపెనీకి వారు అందించిన చివరిగా తెలిసిన చిరునామాలకు సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2000 కింద సెక్షన్ 13(2) కింద నోటీసు జారీ చేయడమైనది. దానికి అదనంగా పైన పేర్కొన్న రుణగ్రహీతలకు సమాచారం నిమిత్తం ఈ బహిరంగ ప్రకటన ద్వారా రుణగ్రహీతలకు తెలియపర్చడమైనది.

వ.నం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ ఎల్ఏఎన్/బ్రాంచ్ పేరు	ఏర్పాటు చేయబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి హామీగా పెట్టిన ఆస్తి వివరాలు	ఎన్‌పిఏ తేదీ	నోటీసు పంపిన తేదీ & మొత్తం బాకీ
01	అంధ్యాలమ్మగారి ఆంజనేయులు, అంధ్యాలమ్మగారి ఆదిలక్ష్మి, అంధ్యాలమ్మగారి అంజలి, అంధ్యాలమ్మగారి ఆదిలక్ష్మి/ నాగేశ్వరరావు/ SKADA0003011/కడప	సర్వేనం. 668/ఎ, 6వ వార్డు, డోర్ నం.6/193/16, మూలబాట వీధి, ఎస్ మైదుకూరు, కడప, పి.ఓ. మైదుకూరు, కడప, ఆంధ్రప్రదేశ్, పిన్: 516172	06-02-2023	09/02/2023 & రూ.413801/-
02	మజ్జి వెంకటరమణ, మజ్జి విజయలక్ష్మి/ SVISH0003517/ విశాఖపట్నం	సర్వేనం. 26/17ఎ, ఎఫ్/3, 1వ అంతస్తు, శ్రీ సాయి సుధ రెసిడెన్సీ, గరికిపాలెం, జెలర్ పురం, శ్రీకాకుళం, పి.ఓ గొల్లపాలెం, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్, పిన్: 532407	06-02-2023	09/02/2023 & రూ.1404435/-

చట్టంలోని సెక్షన్ 13(2) కింద జారీ చేసిన ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజులలోగా మొత్తం బకాయిలను చెల్లించవలసిందిగా పై రుణగ్రహీత/లకు విజ్ఞప్తి చేయడమైనది. (ఇప్పటికే మీరు చెల్లించినట్లయితే దయచేసి దీనిని విస్మరించగలరు) బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైన పక్షంలో సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న విధంగా నోటీసు జారీ చేసిన తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన పిమ్మట తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

తేదీ : 23-02-2023, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, మనప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

DCB BANK

సర్ఫేశీ చట్టం 2002 కింద
ఇ-వేలం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 9(1) కింద స్థిర ఆస్తి విక్రయం

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6) తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 కింద డీసీబీ బ్యాంకునకు తాకట్టు చేయబడిన స్థిర ఆస్తుల విక్రయం కొరకు బహిరంగ ఇ-వేలం ప్రకటన. ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు మరియు హామీదారు(లు)కు అధీకృత అధికారికి తెలియజేయునది ఏమనగా.. ఈ కింద పేర్కొన్న ఆస్తి డీసీబీ బ్యాంక్ లిమిటెడ్‌కు తాకట్టుపెట్టబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 కింద ఈ ఆస్తిని బ్యాంకు యొక్క అధీకృత అధికారి లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. ఈ కింద పట్టికలో పొందుపరచిన వివరాల ప్రకారం ఈ కింద ప్రస్తావించిన బకాయిలు మరియు ఈ కింద పట్టికలో పొందుపరచిన వివరాల ప్రకారం భవిష్యత్తు వడ్డీ, చార్జీలు మరియు వ్యయం మొదలైనవాటిని తిరిగిరాబట్టుకునేందుకు ఈ కింద పేర్కొన్న ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించబడుచున్నది. ఈ ఆస్తి "ఎక్కడ ఎట్లా ఉన్నదో అట్లాగే" మరియు "ఉన్నది ఉన్నట్లు" మరియు "అక్కడ ఉన్నది ఏమైనా" షరతుపై ఆస్తి విక్రయించబడును.

రుణగ్రహీత(లు) మరియు (సహ-రుణగ్రహీత(లు)): 1. శ్రీ శివప్రసాద్ పాలిక (రుణగ్రహీత), 2. శ్రీమతి పాలిక జ్యోతి (సహ-రుణగ్రహీత).

స్థిర ఆస్తి యొక్క వివరాలు: ఆస్తి షెడ్యూలు- (మొత్తం భూమి విస్తీర్ణం): ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, ఆనందపురం ఎస్.ఆర్.ఓ. పరిధిలోనిది, భీమునిపట్నం మండలం, తాళ్లవలస గ్రామం & పంచాయతీలో ఉన్న ఆర్ఎస్ సం:77/3లో 5131.36 చదరపు గజాలు లేదా 4289.82 చదరపు మీటర్ల కొలత భూమి మొత్తంగా. **ఆస్తి షెడ్యూలు-(గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ సం.జి.24):** పైషెడ్యూలు ఆస్తి ప్రకారం మొత్తం భూ విస్తీర్ణంలో వైటిఆర్ రెసిడెన్సీ పేరిట నిర్మించిన అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్ నందు 1068 ఎస్ఎఫ్‌టి ప్లింత్ &ఉమ్మడి ప్రదేశం మరియు 40ఎస్ఎఫ్‌టి పార్కింగ్ ఏరియా, 36.31 చదరపు గజాల అవిభాజ్య వాటా కలిగియున్న ఫ్లాట్ సం.జి24. **ఆస్తి షెడ్యూలు-(మొదటి అంతస్తు, ఫ్లాట్ సం.124):** పైషెడ్యూలు ఆస్తి ప్రకారం మొత్తం భూ విస్తీర్ణంలో వైటిఆర్ రెసిడెన్సీ పేరిట నిర్మించిన అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తు నందు 1068 ఎస్ఎఫ్‌టి ప్లింత్ &ఉమ్మడి ప్రదేశం మరియు 40ఎస్ఎఫ్‌టి పార్కింగ్ ఏరియా, 36.31 చదరపు గజాల అవిభాజ్య వాటా కలిగియున్న ఫ్లాట్ సం.124.

హామీ ఉన్న బాకీ వివరాలు	రిజర్వు ధర	ఇ-వేలం తేదీ& సమయం	ధరావత్తు సొమ్ము డిపాజిట్	తనిఖీతేదీ & సమయం
రూ.24,62,340.70/- (19.04.2021నాటికి)	రూ. 28,00,000/-	14.03.2023 న ఉ.11:30 నుంచి	రూ. 2,80,000/-	06.03.2023 (ఉ.11గం.నుంచి మ.4గం.)
స్వాధీనత స్వభావం: భౌతికం				

వేలంలో పాల్గొనుటకు అభ్యర్థన లేఖ, కేవైసీ, పాన్‌కార్డ్, ఈఎండీ ప్రూఫ్‌తో పాటు ఇఎండీ సమర్పణకు చివరి తేదీ మరియు సమయం: 10 మార్చి 2023 న సాయంత్రం 5గంటల వరకు లేదా అంతకు ముందుగా. పద్మ.రాజా - 9885548845 & మురళీకృష్ణ - 9640360388

ఇఎండీ మొత్తాన్ని డీడీ/నెఫ్ట్/ఆర్టీజీఎస్ ఏదో ఒకటి ద్వారా డీసీబీ బ్యాంక్, ఎకౌంట్ పేరు - RAOU NON PDC, Account No.0272955100223.IFSC Code DCBL0000027, అబిడ్స్ బ్రాంచ్ - హైదరాబాద్ పేరిట డిపాజిట్ చేయవలసిందిగా ఉద్దేశిత కొనుగోలుదారులు/బిడ్డర్లను కోరడమైనది.

ఇ-వేలం యొక్క నిబంధనలు మరియు షరతులు క్రింది విధంగా:

1. ఇ-వేలం "ఎక్కడ ఎట్లా ఉన్నదో అట్లాగే" మరియు "అక్కడ ఉన్నది ఏమైనా" ప్రాతిపదికన "ఆన్‌లైన్‌లో" నిర్వహించబడుతోంది. బ్యాంక్ ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ ఎం/ఎస్. 4 క్లోజర్ ఇండియా ద్వారా వేలం నిర్వహించబడుతుంది. (సంప్రదింపు నంబర్....... వారి వెబ్ పోర్టల్ https://www.bankauctions.in. నందు) ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ ఇవేలం విక్రయం [illegible] https://www.bankauctions.in [illegible]
2. [illegible]
3. [illegible]
4. [illegible]

తేదీ: 23/02/2023
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, డీసీబీ బ్యాంక్ లిమిటెడ్

శిశు మరణాల నియంత్రణకు కృషి చేయాలి

కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - పాడేరు: జిల్లాలో శిశు మరణాల నియంత్రణకు సచివలయాల సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలక్టరేట్ నుండి మండల అధికారులు, సచివాలయాల సిబ్బందితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలక్టర్ మాట్లాడుతూ పిల్లలకు వేక్సినేషన్ క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని అన్నారు. జిల్లాలో ఏటా 20 వేల ప్రసవాలు జరిగితే 500 పైగా పిల్లలు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్త పరిచారు. పేద గిరిజనులకు అవగాహన ఉండదని, వారికి అవగాహన కల్పించి చైతన్య పరచాల్సిన భాద్యత సచివాలయ సిబ్బంది తీసుకోవాలన్నారు. వేక్సినేషన్ రిజిస్టర్, హై రిస్క్ గర్భిణీలకు సంబంధించి హై రిస్క్ కారణం, గర్భిణి భర్త లేదా బంధువుల మొబైల్ నంబర్, డెలివరీ అంచనా తేదిలను నమోదు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి జిల్లా పంచాయతీ అధికారి కొండల రావు, మండలాల నుండి ఎంపిడిఓలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రీపెయిడ్ కార్డ్‌కై మాస్టర్‌కార్డ్, ఒబోపే భాగస్వామ్యం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: సన్నకారు రైతులు గ్రామీణ సంఘాల కోసం ఆర్థిక చేరిక కార్డును ప్రారంభించేందుకు మాస్టర్ కార్డ్ ఒబోపే తమ భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. మాస్టర్ కార్డ్ కమ్యూనిటీ పాస్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఆధారితమైన, ప్రీపెయిడ్ కార్డు ద్వారా రైతులు తమ పంట డబ్బును డిజిటల్‌గా స్వీకరించడానికి, వారి ఆదాయాన్ని తక్కువ లేదా కనెక్టివిటీ లేని మారుమూల ప్రాంతాలలో కూడా కొనుగోళ్లు చేయడానికి ఖర్చు చేయడానికి, అనుకూలీకరించిన క్రెడిట్ ఎంపికలను యాక్సెస్ చేయడానికి వారి ఆదాయం, వ్యయం ఆధారంగా లావాదేవీ చరిత్రను రూపొందించడానికి అనుమతిస్తుంది. ఫార్మ్ పాస్ అనేది మాస్టర్ కార్డ్ యొక్క విస్తృత కమ్యూనిటీ పాస్ మౌలికసదుపాయాలలో భాగం అని ఆ సంస్థ ప్రతినిధులు చెప్పారు.

ఉపాధి సొమ్ము గోల్‌మాల్‌పై నిగ్గు తేల్చండి

సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి ధనుంజయ్

విశాలాంధ్ర - చింతపల్లి: కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సొమ్ము 2 కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరిగినట్లు వైసీపీ జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య పేరిట వివిధ పత్రికలలో వచ్చిన వార్త కథనంపై విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలని సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాంగి ధనుంజయ్ అన్నారు. 2020 నుండి 2023 వరకు చోటుచేసుకున్న గోల్‌మాల్ వ్యవహారంపై అధికార పార్టీ జెడ్పిటిసి సమాచార హక్కు చట్టం ద్వారా అడిగితే జవాబు ఇవ్వని అధికారులు ఉండడం ఆ పార్టీకే సిగ్గుచేటన్నారు. రెండు కోట్ల రూపాయలు ఎవరు తిన్నారో ఎవరి వాటా ఎంతో తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు.

పట్టాభిను అరెస్ట్ చేయడం అమానుషం

విశాలాంధ్ర - చింతూరు: టీడీపీ జాతీయ ప్రతినిధి పట్టాభి సీతా రామయ్యను పోలీసులు చిత్ర హింసలు పెట్టడం అమానుషమని చింతూరు మండల నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు మండల సర్వ సభ్య సమావేశము బుధవారం నిర్వహించి మాట్లాడారు. పట్టాభి సీతారామయ్యని పోలీసులు దౌర్జన్యముగా, తర్డుడిగ్రీ ఉపయోగించి కళ్ళకు ముసుగు వేసుకొని చిత్ర హింసలు చేశారని దీనిని టీడీపీ ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఇన్‌ఛార్జ్ వంతల రాజేశ్వరి, టీడీపీ మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, జనరల్ సెక్రటరీ మల్లెల వెంకటేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు ఓబులునేని రామారావు, మండల యూత్ అధ్యక్షులు గద్దం సురేష్ చౌదరి, మండల యూత్ సెక్రటరీ శీలం తమ్మయ్య, మండల ఉపాధ్యక్షులు పొదిలి రామారావు, మండల కార్యదర్శి ముత్యాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్‌బక్ ఆధ్వర్యంలో ట్రక్కర్లు డిజిటల్కైజ్

విశాలాంధ్ర/విశాఖపట్నం: భారతదేశంలో అతిపెద్ద ట్రక్కింగ్ ప్లాట్‌ఫారమ్ బ్లాక్‌బక్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో లక్షకు పైగా ట్రక్కర్లను డిజిటల్కైజ్ చేసినట్లు బ్లాక్‌బక్ సీఈవో, కోఫౌండర్ రాజేష్ యాబాజీ తెలిపారు. ఈ ప్రాంతాల్లోని ట్రక్కర్లు మొత్తం వ్యాపారాన్ని వారి స్మార్ట్‌ఫోన్‌లలో నిర్వహించవచ్చన్నారు. నగదు లావాదేవీలను తొలగించవచ్చని, వారి ట్రక్కులపై మెరుగైన నియంత్రణను కలిగి ఉంటారని తెలిపారు. 2015లో రాజేష్ యాబాజీ, చాణక్య హృదయ, రామసుబ్రమణియన్ ద్వారా స్థాపించబడిన బ్లాక్‌బక్ ట్రక్కింగ్ పర్యావరణ వ్యవస్థలో డిజిటల్ విప్లవాన్ని తీసుకువస్తోందన్నారు. బ్లాక్‌బక్‌లో ట్రక్కర్లు లోడ్‌లను కనుగొనవచ్చని, కొత్త షిప్పర్‌లతో కనెక్ట్ అవ్వవచ్చని పేర్కొన్నారు. ఫాస్ట్‌ట్యాగ్‌ని రీఛార్జ్ చేయవచ్చన్నారు. ఇంధన కార్డ్‌లను ఉపయోగించవచ్చని, ట్రక్కులను జీపీఎస్‌తో ట్రాక్ చేయవచ్చని తెలిపారు. తక్కువ వడ్డీ రేటులో ట్రక్కు రుణాలను కూడా పొందవచ్చన్నారు. బ్లాక్‌బక్ యాప్ సరళమైనది, భారీ ఫీచర్ కాదన్నారు. ఇది దేశీయ సాంకేతికతపై నిర్మించబడిరదని, వాయిస్ మద్దతుతో ఏడు భాషల్లో అందుబాటులో ఉందని తెలిపారు.

గ్రామ పండగల్లో జోరుగా జూదాలు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: గ్రామ పండగల్లో జోరుగా జూదాలు ఆడుతూ అమాయక ప్రజలు వ్యసన పరులుగా మారుతున్నారు. పండగల్లో కోడి పందాలు, గుల్లాట బల్లలు, పేకాట వంటి జూదాలు యతేచ్చగా సాగుతున్నాయి. జూదాలు వ్యస నంగా మారుతుండటంతో ఇంట్లో నగదు, బంగారం, ఆస్థులు సైతం అమ్ముకొని వీధి పాలౌతున్నారు. పండగల నిర్వాహకులు జూదాలు ఆడివించే వారి నుండి కూడా అధిక మొత్తంలో నగదు వసూలు చేస్తు న్నట్లు బోగాట. దురాసా పరులు అమాయక ప్రజలను ఆటబొమ్మలు చేసి అక్రమ దనార్జన చేస్తున్నారని భాదిత కుటుంబాలు వాపోతున్నారు. అధికారులు జూదాలు అరికట్టకుంటే కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని భాదితులు ఆవేదన చెందుతున్నారు.

అగ్ని ప్రమాదంలో నాలుగు తాటాకిళ్లు దగ్ధం

విశాలాంధ్ర - కొయ్యూరు : తాటి మానుపాలెం గ్రామంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో నాలుగు తాటాకిళ్ళు పూర్తిగా దగ్ధమై 7 కుటుంబాల గిరిజనులు కట్టుబట్టలతో మిగిలారు. మండలంలోని అంతాడ పంచాయతీ తాటిమానుపాలెం గ్రామంలో బుధవారం గ్యాస్ లీక్ అవ్వడంతో నాలుగు తాటాకిళ్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. తిండి గింజలు గృహపకరణాలు బంగారం నగదు వస్తువులు సర్వం కాలి బూడిద అయ్యాయి. అగ్ని ప్రమాదంలో నాలుగు ఇళ్లలో నివసిస్తున్న కొర్రు వెంకటేశ్వర్లు కొర్రు వీర్రాజు వెలమ భవాని, వెలమ రాజబాబు పాంగి నడపయ్య పాంగి శ్రీను పాంగి దారమ్మ కుటుంబాలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు. కాగా పాడేరు ఎమ్మెల్యే కొట్టకుళ్ళి భాగ్యలక్ష్మి, ఎంపీపీ బడుగు రమేష్, పిఏసిఎస్ చైర్ పర్సన్ రాజులమ్మ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమణి, జడ్పిటిసి వారం నూకరాజు తదితర హలో నేతలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.

స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశామని ఎంఈఓ కె.గంగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన క్రికెట్ బ్యాట్, క్యారమ్స్ బోర్డు, బ్యాట్లు మొదలగునవి అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జిపిఏ నాయుడు, శంకర్, శ్రీను, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

జీసీసీ గోదాము తనిఖీ

విశాలాంధ్ర - రాజ వొమ్మంగి: మండలం జడ్డంగి గ్రామంలో ఉన్న మండల లెవెల్ స్టాక్ పాయింట్ గొడా న్‌ను జిల్లా సివిల్ సప్లై అధికారులు మంగళవారం డీఎం గణేష్ కుమార్, జిల్లా సివిల్ సప్లై అధికారి శివ ప్రసాద్ తనిఖీ చేశారు. తహశీల్దార్ సుబ్రమణ్యాచారి ఇటీవల వనకరాయి గ్రామంలో పట్టుకున్న పిడిఎస్ బియ్యాన్ని పరిశీలించారు. జిసిసి సిబ్బందికి తగు సూచనలు చేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ర్యాలీ

విశాలాంధ్ర - మల్కాపురం: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న సీతంరాజు సుధాకర్‌కి మద్దతుగా విశాఖ పశ్చిమ ఇన్‌చార్జి ఆదారి ఆనందకుమార్ నాయకత్వంలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో 58వ వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య, 40వ వార్డ్ కార్పొరేటర్ జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాలభక్త భజన బృందం ఆధ్వర్యంలో చెట్టుభజన

విశాలాంధ్ర - సీలేరు: ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ కల్చ రల్‌లో భాగంగా జికెవీధి మండలం దారకొండ బాలభక్త భజన బృందం ఆధ్వర్యంలో చెట్టు భజన కార్యక్రమం ఆహ్వా నం అందిందని అల్లూరి జిల్లా సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ గొర్లె గణేశ్వరరాజు తెలిపారు. చెట్టు భజన అంటే చెట్టు వలే ఉండే కంచుతో చేయబడిన స్థంభం అని అర్థమన్నారు. ఏజెన్సీలో ప్రధానంగా హరి భజన, చెట్టు భజనకు గిరిజనులు మంచి ప్రాధాన్యత ఇస్తారన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - రావికమతం: రావికమతం సబ్ స్టేషన్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ నందన్ చెప్పారు. సబ్ స్టేషన్ పరిధిలో సాంకేతిక లోపాలు సరి చేస్తున్నట్టు తెలిపారు. అలాగే శుక్రవారం కొత్తకోట సబ్ స్టేషన్ పరిధిలో కుడా విద్యుత్ సరఫరా ఉండదని ఉదయం 9గంటలనుండి సాయంత్రం 5గంటలు వరుకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు తెలిపారు.

చిరంజీవిరావు గెలుపునకు కృషి

విశాలాంధ్ర - చీడికాడ: ఉత్తరాంధ్ర టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవ రావు నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమానికి టీడీపీ నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు ముఖ్యనేతలతో కలిసి తరలివెళ్లారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి చిరంజీవిరావు గెలుపునకు కృషి చేస్తామన్నారు.

ఘనంగా శ్రీవాణి జూనియర్ కాలేజ్ ఫేర్వెల్ డే

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో అడ్డురోడ్డులో శ్రీవాణి జూనియర్ కాలేజ్ ప్రాంగ ణంలో 2022-23 సం వత్సరానికి సంబంధించి ఫేర్వెల్ డే ఘనంగా నిర్వ హించారు. నక్కపల్లి సి.హెచ్.సి హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ జయలక్ష్మి, ప్రముఖ న్యాయవాది సుభాషిని విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి మీటింగ్ ప్రారంభించారు. డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ ఈ కాలేజీలో చదివిన స్టూడెంట్‌కు రంగరాయ మెడికల్ కాలేజ్‌లో సీటు రావటం చాలా గొప్ప విషయమని, భవిష్యత్తులో శ్రీవాణిలో చదివిన స్టూడెంట్స్ అందరికీ డాక్టర్ సీట్స్ రావాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్.అన్నం వెంకట్రావు, ప్రిన్సిపల్ శుభాకర్ పాల్గొన్నారు.

మంచి స్పర్శ - చెడ్డ స్పర్శపై అవగాహన

విశాలాంధ్ర - గాజువాక సిటీ: చట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్ పాఠ శాలలో మల్కాపురం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలకు సంబంధించిన లైంగిక వేధింపుల వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంచి స్పర్శ - చెడ్డ స్పర్శ అనే అంశంపై అవగాహన నిర్వహించారు. కమిటీ సభ్యులు ఎ.రోజా, ఆదిలక్ష్మిలు పాల్గొని పలు సూచనలు చేశారు. ప్రేమ, అభిమానంతో కూడిన తల్లిదండ్రుల స్పర్శ ఎలా ఉంటుంది, విపరీత ధోరణులతో కూడిన బయట వ్యక్తుల స్పర్శ ఎలా ఉంటుందో వివ రించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కరరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్‌జెపురంలో యథేచ్ఛగా గ్రావల్ దందా

విశాలాంధ్ర - అచ్యుతాపురం: ఎమ్ జె పురంలో యథేచ్ఛగా గ్రావల్ దందా సాగుతుందని వైఎస్‌ఆర్‌సిపి సోషల్ మీడియా కన్వీనర్ భాస్కర్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ట్రాక్టర్లు, జెసిబి మెసిన్‌లు ఉపయోగించి రాత్రులు వందల లోడ్లు గ్రావల్ అక్రమ రవాణా చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధుల అండదండలతో ప్రైవేట్ లే-అవుట్‌లకు అక్రమ గ్రావల్ దందా జరుపుతు న్నారన్నారు. గ్రావల్ అక్రమ దందా నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

రోడ్డు ప్రమాదాలు నివారణకు స్పెషల్ డ్రైవ్

జిల్లా ఎస్పీ గౌతమి శాలి

విశాలాంధ్ర - అనకాపల్లి: రోడ్డు ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్టు జిల్లా ఎస్పీ గౌతమిశాలి తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నెల వారి నేరా సమీక్ష సమావేశం నిర్వహించిన ఆమె పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తీవ్రమైన, సాధారణ పెండింగ్ కేసులు, ముఖ్యంగా గంజాయి, ఆస్తి దొంగతనాల కేసులు దర్యాప్తును సమీక్షించి, సూచనలు చేశారు. గంజాయి నిర్మూలనకు ప్రణాళికతో పనిచేసి, గంజాయి కేసులో నిందితులుగా ఉండి తప్పించుకు తిరుగుతున్న వారిని అరెస్టు చేయాలన్నారు. గంజాయి కేసులో బెయిల్ పై ఉన్న నిందితులు మరియు శిక్ష అనుభవించి జైలు నుండి రిలీజ్ అయిన వారిపై ప్రత్యేక నిఘా కొనసాగించాలన్నారు. ఆస్తి దొంగతనాలు నివారించేందుకు రాత్రి, పగలు గస్తీలు ముమ్మరం చేయాలని, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే ఉన్న సీసీటీవీ కెమెరాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పి.డి.జె. కోర్టు స్పెషల్ పీపీ వై.తారక రామారావు, అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణరావు, నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పి కె.ప్రవీణ్ కుమార్, అనకాపల్లి సబ్ డివిజన్ ఇంచార్జ్ డీఎస్పీ మళ్ల మహే శ్వరరావు, పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ పి.శ్రీనివాసరావు, ఆర్మ్డ్ రిజర్వ్ డిఎస్పీ పి.నాగే శ్వరరావు, ఇన్స్పెక్టర్లు నరసింహారావు, చంద్రశేఖర్, లక్ష్మణ్ మూర్తి, అప్పలనాయుడు, సతీష్,ఎస్సైలు రామారావు, రఘువర్మ పాల్గొన్నారు.

నర్సీపట్నంలో అల్లూరికి తీవ్ర అవమానం

అల్లూరిని రాజకీయ నాయకుల చెంతకు చేర్చిన అధికారులు

విశాలాంధ్ర - నర్సీపట్నం: అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో బుధవారం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి తీవ్ర అవమానం జరిగింది. ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా పట్టణంలోని రాజకీయ నాయకుల విగ్రహాలతో పాటు అల్లూరి విగ్రహ ముఖ భాగానికి కూడా పాత గొనెసంచెను మూసి తాళ్లతో కట్టివేశారు. ఎన్నికల కోడ్ అమలు బాధ్యతను అధికారులు పట్టించుకోకుండా కిందిస్థాయి ఉద్యోగులకు అప్పగించడం వలన ఇటువంటి దుశ్చర్య నెలకొందని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన పొరపాటును అధికారులు తొలుత గుర్తించలేదని, టీవీ ఛానల్లో స్క్రోలింగ్‌లు వచ్చేంతవరకు వారు స్పందించలేదన్నారు.

ముఖ గుర్తింపు వ్యవస్థ ఆధారిత హాజరు బాధ్యత డీడీఓలదే

కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - పాడేరు: ప్రభుత్వ ఉద్యోగుల ఏ.పి.ఎఫ్.ఆర్.ఎస్. (ముఖ గుర్తింపు వ్యవస్థ) ఆధారిత హాజరు బాధ్యత డీడీఓలదేనని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి ఏ.పి.ఎఫ్. ఆర్.ఎస్.లో రిజిస్ట్రేషన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులంతా తప్పనిసరిగా ఎఫ్.ఆర్. ఎస్.లోనే హాజరు వేసేలా డి.డి.ఓ.లు బాధ్యత వహించా లన్నారు. అవుట్ సోర్సింగ్ సిబ్బందితో సహా ప్రతి ఉద్యోగి ఎఫ్.ఆర్.ఎస్. నమోదు కావల్సిందేనని అన్నా రు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి పి.అంబేద్కర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు 12 మంది నామినేషన్లు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: శాసనమండలి విశాఖపట్నం-విజయనగరం- శ్రీకాకుళం పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికకు సంబంధించి బుధవారం 12 మంది జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునకు తమ నామినేషన్ పత్రాలు అందజేశారు. విజయనగరం జిల్లా రాజాంకి చెందిన పురిపండ శ్రీనివాసరావు స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. విశాఖపట్నంకు చెందిన పివిఎన్ మాధవ్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా మూడు సెట్ల నామినేషన్‌లు దాఖలు చేశారు. విశాఖపట్నం జిల్లా సిబిఎం కాంపౌండ్‌కు చెందిన గుండుపల్లి సతీష్ స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. విశాఖపట్నం జిల్లా వేపగుంటకు చెందిన దండేల ఆనందరావు స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్, శ్రీకాకుళం జిల్లా సోంపేటకు చెందిన కాళ్ల లోకనాథం స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్, విశాఖపట్నం జిల్లా పెదవాల్తేరుకు చెందిన వేపాడ చిరంజీవిరావు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రెండు సెట్లు, విశాఖపట్నం జిల్లా ఆర్కే బీచ్‌కు చెందిన సీతంరాజు సుధాకర్ వైఎస్సార్సిపి పార్టీ అభ్యర్థిగా మూడు సెట్లు, అనకాపల్లి జిల్లా బుచ్చయ్య పేటకు చెందిన ఈర్లే శ్రీరామమూర్తి స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్, అనకాపల్లి జిల్లా గవరపాలెం చెందిన ఆదారి శరత్ చంద్ర స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్, విశాఖపట్నం ఆరిలోవకు చెందిన బలివాడ రామ సంతోష్ స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్, శ్రీకాకుళం జిల్లా మెలియాపుట్టికి చెందిన రాజాన మోహన్ రావు స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్, విశాఖపట్నం జిల్లా మధురవాడకు చెందిన గ్రిద్దలురు విజయ కుమార్ స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ పత్రాలు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. బుధవారం నాటికి మొత్తం పద్దెనిమిది మంది అభ్యర్థులు 27 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయడం జరిగింది.

ఆసుపత్రిలో ప్రసవాలకు గర్భిణీలు సహకరించాలి

దారకొండ వైద్యాధికారిణి హిమబిందు

విశాలాంధ్ర - చింతపల్లి: ఆసుపత్రి ప్రసవాలకు గర్భిణీలు సహకరించాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డీకే హిమబిందు అన్నారు. స్థానిక గర్భిణీల వసతి గృహం నుంచి చెప్పాపెట్టకుండా స్వగ్రామం కొంగపాకలు వెళ్లిపోయిన నిండు గర్భిణీ పి.లక్ష్మి కి వైద్యాధికారిని హిమబిందు వైద్య సిబ్బందిని ఆ గ్రామానికి పంపించి కౌన్సెలింగ్ ఇచ్చి ప్రసవం కోసం చింతపల్లి ఏరియా ఆస్పత్రిలో చేర్చారు. ఈనెల 5న దారకొండ పీహెచ్సీలో వైద్య పరీక్షలు నిర్వహించి చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో ప్రసవం అయ్యేంతవరకు ఉండాలని సూచించినప్పటికీ స్థానిక వైద్యులు ఆమెను పరీక్షించి గర్భిణీల వసతిగృహంలో ఉండాలని చెప్పారు. ఏడవ తేదీన గర్భిణి వైద్యులకు వైద్య సిబ్బందికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా స్వగ్రామానికి వెళ్లిపోయింది. విషయం తెలుసుకున్న దారకొండ వైద్యాధికారిని హిమబిందు ఈనెల 9వ తారీఖున ఏఎన్ఎం శోభ షుగర్ ఆశా కార్యకర్త సత్యవతిని నిండిన ఆ గ్రామానికి పంపించి దారకొండ ఆసుపత్రికి తీసుకురావడంతో పాటు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చి తప్పనిసరిగా ప్రసవం అయ్యేంతవరకు ఏరియా ఆసుపత్రిలో ఉండాలని సూచించారు. అయినా కుటుంబ సభ్యులతో కలిసి రెండు రోజుల్లో ఏరియా ఆసుపత్రికి వెళ్తానని చెప్పిన ఆమె ప్రసవ సమయం ఈనెల 21గా అంచనా ఉన్నప్పటికీ ఆమె ఆసుపత్రికి వెళ్లడానికి అంగీకరించకపోవడంతో కౌన్సెలింగ్ ఇచ్చి చేర్పించారు. వైద్యాధికారిణి మాట్లాడుతూ గర్భిణీ హెపటైటీస్-బి(హెచ్ బీఎస్ఏజీ) పాజిటివ్‌గా గుర్తించడం జరిగిందని, గర్భిణీ హెచ్ ఎస్ఏజీ పాజిటివ్ కావడంతో తల్లి నుంచి బిడ్డకు వ్యాప్తి చెందకుండగా ఉండేందుకు ఆసుపత్రిలో అవసరమైన చికిత్స అందించడం అవసరమని అన్నారు.

ఆమ్ ఆద్మీ ఎమ్మెల్సీ అభ్యర్థి కాళ్ల నామినేషన్

విశాలాంధ్ర - గాజువాక: ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ యూనియన్, ఆమ్ ఆద్మీ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాళ్ల లోకనాథం బుధవారం నామినేషన్ వేశారు. విశాఖ జీవీఎంసీ ఎదురుగా నున్న గాంధీ విగ్రహం నుండి పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్‌తో కలిసి ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి (కలెక్టర్)కు నామపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ ఉత్తరాంధ్ర గళం శాసనమండలిలో వినిపించేందుకు పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీటీఎల్‌యూ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు బట్టు శ్యామ్ ప్రసాద్, కో ఆర్డినేటర్ కిరణ్ కుమార్ రాజు, ఉమెన్ కన్వీనర్ రూబీ జీనా, విశాఖ కన్వీనర్ కోట్ల గణేష్, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర మహిళా కన్వీనర్ షీతల్, స్టేట్ జాయింట్ సెక్రటరీ నిమ్మకాయలు భాస్కర్, విజయనగరం జిల్లా కన్వీనర్ కె.దయానంద్, వైజాగ్ కన్వీనర్ షేక్ నాగూర్, శ్రీకాకుళం కన్వీనర్ సునీల్, రాజాం కన్వీనర్ పైల సురేష్, అనకాపల్లి కన్వీనర్ హరనాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మ్యాజిక్ బస్సు సంస్థ ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ



విశాలాంధ్ర - మునగపాక: మండ లంలో వాడ్రాపల్లి గ్రామంలో మ్యాజిక్ బస్సు సంస్థ నిర్వహించిన లిటరసీ, న్యూమరసి కాంపిటేషన్ పరీ క్షలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మ్యాజిక్ బస్సు చేస్తున్న టువంటి సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రత్నరాజు, మ్యాజిక్ బస్సు సంస్థ అకాడమిక్ ఎడ్యుకేటర్ పి.ఆనంద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బెహరా ఆధ్వర్యంలో ర్యాలీ

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్‌కి మద్దతుగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. 91, 92 వార్డుల నుండి బయలుదేరిన చుక్క పైడిరాజు రెడ్డి, కంపర కోటేశ్వరరావు, గొంతిన నాగరాజు, నీలాపు శ్రీనివాసరెడ్డి, గొంతిన జగదీష్, అక్కిరెడ్డి నాగరాజు, ధవళ మోహన్, అభిరామ్, సురేష్ దానియాలు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్చి 18, 19 తేదీల్లో వైజాగ్ ఆటో ఫెస్ట్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: విహాన్ ఎలక్ట్రిక్స్ సమర్పణలో మార్చి 18, 19 తేదీలలో వైజాగ్ ఆటో ఫెస్ట్‌ను బీచ్ రోడ్డులోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా నిర్వహిస్తున్నట్టు ఎఫ్రాయిమ్ ఈవెంట్స్ ప్రతినిధి చెప్పారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టూరిజం శాఖ సహకారంతో నిర్వహిస్తున్న వైజాగ్ ఆటో ఫెస్ట్‌లో పదివేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 20 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. బోల్ట్ ఎర్త్ మార్ఫుం సహ సమర్పణ చేస్తున్న ఈ ఫెస్ట్ లో అన్ని కంపెనీల కార్లు, బైక్ లు, స్కూటర్ లు ప్రదర్శిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

మన్యంకొండ జాతరకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - చింతూరు: సోమవారం జరిగే మన్యం కొండ (బడాయాత్ర) జాతరకు బందోబస్తు ఏర్పాట్లను ఏఎస్పీ కేవి మహేశ్వర్ రెడ్డి బృందం పర్యవేక్షించారు. సీలేరు నది వద్ద అమ్మవారు పడవ దాటే ప్రదేశాన్ని, పొల్లూరులో అమ్మవారు గద్దెల ప్రదేశాన్ని, అలాగే అమ్మవారికి మంగళ స్నానాలు చేయించే పొల్లూరు జలపాతాన్ని సందర్శించారు. జాతరకు వచ్చే వేలాది మంది భక్తుల భద్రతకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించాలని సీఐ మజ్జి అప్పలనాయుడు, ఎస్ఐ వాసంశెట్టి సత్తిబాబు, యాదగిరి, హెడ్ కానిస్టేబుల్ సత్తిబాబు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: సచివాలయ సిబ్బంది విధులను సక్రమంగా నిర్వర్తించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. సచివాలయ సిబ్బందితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. సంబంధిత రికార్డ్స్ అన్ని సక్రమంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా శిశు మరణాలను అరికట్టేందుకు సచివాలయ సిబ్బంది సంబంధిత వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాపన్నదొర అన్నారు.

దొంగతనం కేసులో నిందితులు అరెస్టు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రేఖపల్లి వడ్డిగూడెం కాలనీ సీతంపేట గ్రామాలలో పలు ఇళ్లల్లో చోరీలు జరిగినట్లు చోరీలకు పాల్పడిన వారిని దొంగతనం కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్సై టి.దుర్గాప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల శివరాత్రి సందర్భంగా తమ బీరువాలు తీసి ఆభరణాలు చూస్తున్న క్రమంలో అవి కనిపించక పోవడంతో అనుమానం వచ్చిన బాధితులు పోలీస్ శాఖకు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎస్సై టి.దుర్గాప్రసాద్ తమ సిబ్బందితో దర్యాప్తు చేపట్టగా రేఖపల్లి గ్రామానికి చెందిన కల్లి గంగరాజు, కల్లి రవికుమార్, ముసురు నవీనులు దొంగతనం చేసినట్లు విచారణలో బయటపడిందని వారిని రంపచోడవరం కోర్టుకు హాజరు పరిచినట్లుగా ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు.

బొడ్డేపల్లి రాజుగోపాలరావు వర్ధంతి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: మాజీ పార్లమెంట్ సభ్యులు బొడ్డేపల్లి రాజుగోపాల రావు 31వ వర్ధంతిని 87వ వార్డు వైసీపీ సీనియర్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వైసీపీ మహిళ నాయకురాలు పేడాడ రమణి కుమారి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడా శ్రీనివాసరావు బొడ్డేపల్లి రాజగోపాలరావు చిత్ర టానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లిన మహోన్నత వ్యక్తి బొడ్డేపల్లి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, మార్పు శేషు, గోనప సన్యాసినాయుడు, పూడి ఆనంద్, దబ్బాలు సత్తిబాబు, మార్పు దానయ్య, డి.అప్పుడు, బుల్లెట్ రమణ, మార్పు గోవిందా, ఆదారి శ్రీను, సబ్బవరపు పార్వతి పాల్గొన్నారు.

వీఆర్వో మృతికి ఎమ్మెల్యే సంతాపం

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని కాశీపట్నం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకురాలు కొఠారి సత్యవతి భర్త రొంపల్లి గ్రామపంచాయతీ వీఆర్వో కొఠారి శంకర్రావు (55) మృతికి ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ సంతాపం తెలిపారు. అనారోగ్యంతో కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ వీఆర్వో భౌతికకాయానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎంపీపీ శెట్టి నీలవేణి, వైసీపీ సీనియర్ నాయకులు గంగులు స్వామి, కొత్తూరు సర్పంచ్ సీతయ్య, అరకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సూర్యనారాయణరావు, అనంతగిరి మండల కో-ఆప్షన్ సభ్యులు మదీనా ఉన్నారు.

వలంటీర్‌పై కేసు నమోదు

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం లచ్చన్నపాలెం గ్రామంలో కత్తితో దాడి చేసిన వాలంటరీపై కేసు నమోదు చేసినట్లు మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. వాలంటర్ కొండబాబు కత్తితో దాడి చేసినట్టు కన్నూరి సత్తిబాబు, లగుడు సత్తిబాబు, నరేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేశామన్నారు. గ్రామంలో ఎటువంటి ఘటనలో జరగకుండా చర్యలు చేపట్టామన్నారు.